తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
16 డిసెంబర్ 2024
పేజీలు : 08
Follow :

## ఇది రైతుల ప్రభుత్వం : మంత్రి పొన్నం ప్రభాకర్



రామడుగు(జనంసాక్షి): ప్రస్తుత ప్రజాప్రభుత్వం నిత్యం రైతుల కోసమే తపిస్తూ వారి సంక్షేమం, అభివృద్ధి కోసమే పాటుపడుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం రామడుగు మండలంలోని వెదిర గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రూ. 56 లక్షల నిధులతో నిర్మించిన నూతన గోదాము, రైతు సేవా కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ఆదివారం ప్రారంభించి మాట్లాతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు వ్యవసాయానికి, రైతుల కోసం నేరుగా రూ.50,953 కోట్లు ఖర్చు చేసిందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి భారాస రైతులకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు భ్రమలు కలిగించి ప్రజలను మోసం చేయడమే భారాస నాయకులకు తెలుసన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమల విస్తరణకోసం ప్రజా ప్రభుత్వం కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్, వరంగల్ ప్రాంతాల్లో విమానాశ్రయాలు ఏర్పాటు చేయనుందని వివరించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు తలమానికంగా మూసీని అభివృద్ధి చేయడానికి మూసీ పునరుజ్జీవ కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో రామడుగు సీంగిల్విండో ఛైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీ కో ఆప్షన్ శుక్రోద్దీన్, మాజీ సర్పంచ్ కాడె శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జక్కులబాబు, నాయకులు నాగుల రాజశేఖర్ గౌడ్, తొరికొండ అనిల్ కుమార్, వెన్నం రాజు మల్లయ్య,కోల రమేష్,పార్టీ అధ్యక్షుడు జవాజి హరీష్, పంజాల శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్ రెడ్డి, గంట్ల వెంకట్ రడ్డి, చాడ చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అపురూపం.. అయ్యప్ప దేవాలయం

● ప్రతి సంవత్సరం సామూహిక మండల మహా పడిపూజ..



**పిట్లం,డిసెంబర్15,(జనం సాక్షి) :** అయ్యప్ప స్వాముల దీక్ష పట్టుదలతో పిట్లంలో అయ్యప్ప దేవాలయం నిర్మించారు.ప్రతి రోజూ నిత్య కళ్యాణం పచ్చ తోరణంగా మారింది.గ్రామ పెద్దల సహకారం,అయ్యప్ప స్వాముల దీక్ష పట్టుదల కారణంతో అయ్యప్ప ఆలయం నిర్మాణం పూర్తి చేసుకుంది.దాదాపు కోటితో నిర్మించిన ఆలయం పిట్లం ప్రయాణ ప్రాంగణ సమీపంలో ఉన్నందున మండలానికి ప్రధానాకర్షణగా మారింది.ఈ ప్రాంగణంలో గణపతి, శివలాయం, సుబ్రమణ్య స్వామి,పార్వతి దేవి, హరిహారన్, నాగదేవత,నవగ్రహాలు పరివార దేవతలు 11ఆలయాలు ఉన్నాయి.ఆలయ నిర్మాణం నుండి ప్రతి సంవత్సరం డిసెంబర్16వ తేదీన పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

**ఆలయ నిర్మాణానికి కోటి వ్యయం.**

**జగదీష్ అయ్యప్ప ఆలయ కమిటి అధ్యక్షుడు.**

పిట్లం అయ్యప్ప ఆలయ నిర్మాణానికి దాదాపు

మిగతా 2లో..



## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు
## బండి సంజయ్ సంఘీభావం

**కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందన్న కేంద్ర మంత్రి**

**రాష్ట్ర వాటాను కూడా విడుదల చేయడం లేదని అసంత్రుప్తి**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 15 (జనంసాక్షి) :**

సమగ్ర శిక్షా అభియాన్ సహా వివిధ కార్యక్రమాల అమలు కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద మ్యాచింగ్ గ్రాంట్స్ ను విడుదల చేయడం లేదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. దీంతోపాటు కేంద్రం విడుదల చేస్తున్న నిధులను కూడా దారి మళ్లిస్తోందని పేర్కొన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ లో కాంట్రాక్ట్ పద్దతిపై విధులు నిర్వర్తిస్తున్న వేలాది మంది కార్మికులు గత కొద్దిరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా అభియాన్ జిల్లా నాయకులు కేంద్ర మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవిస్తూ వినతి పత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 19,600 మంది ఉద్యోగులు సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ పద్దతిన దాదాపు 20 ఏళ్లుగా పనిచేస్తున్నారని, వీరికి కనీస వేతనాలను అమలు చేయడం లేదని వాపోయారు. హెల్త్ కార్డులకు నోచుకోలేదని, ఉద్యోగులు చనిపోతే కనీసం ఆర్దిక సాయం కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడంతోపాటు తమ సమస్యలను పరిష్కరిస్తామని గత అసెంబ్లీ ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్ష హెూదాలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా నేటికీ అమలు చేయడం లేదని పేర్కొన్నారు. అనంతరం బండి సంజయ్ సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు మద్దతు ప్రకటించారు. సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు సహా వివిధ వర్గాల ప్రజలకు

మిగతా 5లో..

## తెలంగాణలో మళ్లీ వీఆర్వో వ్యవస్థ..!




మంథని, (జనంసాక్షి) రాష్ట్రంలో మళ్లీ వీఆర్వో వ్యవస్థను తీసుకు రావాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తోంది. పునరుద్ధరిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇదివరకే కీలక ప్రకటన చేశారు. సంక్రాంతిలోగా వీఆర్వో వ్యవస్థను మళ్లీ తీసుకొస్తామని చెప్పారు. గతంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన వీఆర్వోలకు నేరుగా బాధ్యతలు అప్పగించి, మిగతా వారికి ప్రత్యేక రిక్రూట్‌మెంట్ ద్వారా పరీక్షలు నిర్వహించి విధుల్లోకి తీసుకోనున్నట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో 3 వేల మంది వీఆర్వోలు ఉండగా, మరో 8 వేల మందిని రాత పరీక్ష ఆధారంగా నియమిస్తారని తెలుస్తోంది. 10,909 రెవెన్యూ గ్రామాలకు వీఆర్వోలను నియమిస్తారని సమాచారం. కాగా రెవెన్యూ శాఖలో అవినీతి ఎక్కువగా జరుగుతోందంటూ రాష్ట్రంలోని వీఆర్వో వ్యవస్థను గత బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే.



## ఆయేషా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 24వ వార్డులో బోరు సౌకర్యం

బోధన్, డిసెంబర్ 15 ( జనంసాక్షి ) :
బోధన్ పట్టణంలోని 24 వ వార్డు హనుమాన్ టెక్డిలో ఆదివారం ఆయేషా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వార్డు ప్రజల కోసం బోరును వేయించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా ఆమెర్ చొరవతో ఆయేషా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాగునీటి కోసం బోరుని వేయించడం జరిగింది. ఈ మేరకు ఆయేషా ఫాతిమాకు వార్డు కౌన్సిలర్ సుధారాణి రవీందర్ యాదవ్, హనుమాన్ టెకిడి ప్రజలు ధన్యవాదములు తెలిపారు.

## అఖండ భారత ఐక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్

◆తెలుగు వారి ప్రతిష్ట కోసం అమరజీవి

◆పొట్టి శ్రీరాములు చేసిన సేవలు మరువలేనివి

◆ పోలాడి రామారావు



హుజురాబాద్, డిసెంబర్ 15 (జనంసాక్షి ) అఖండ భారత ఐక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్, తెలుగు వారి ప్రతిష్ట కోసం ప్రాణ త్యాగం చేసిన ఏకైక వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన సేవలు మరువలేనివని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. మాజీ ఉప ప్రధాని, దేశ తొలి హెూం శాఖా మంత్రి, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, ఉక్కుమనిషి, భారత రత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ అఖండ భారతావని ఐక్యత కోసం పాటుబడ్డ నిజమైన దేశభక్తుడని ఆయన చేసిన సేవలు మరువలేనివని, సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ఘనంగా నివాళులు అర్పించారు. నిజాం మెడలు వంచి హైదరాబాద్ సంస్థానానికి విముక్త కల్పించిన ధీరుడు, బ్రిటీష్వర్లను ఎదురించిన స్వాతంత్ర సమరసేనాని దేశంలో 550 కి పైగా ఉన్న సంస్థానాలను విలీనం చేసి దేశం ఐక్యత కోసం పాటుబడ్డ సిసలైన దేశ భక్తుడు వల్లభాయ్ పటేల్ అని రామారావు కొనియాడారు. అలాగే భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడు, ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగ నిరతి సేవలు మరువలేనివని. తెలుగు వారి ప్రతిష్ట కోసం, సంకల్ప సిద్ధి కోసం ప్రాణ త్యాగం చేసి అమరజీవి గా నిలిచిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, ఆయన ప్రాణ త్యాగ ఉద్యమ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని పేర్కొంటూ పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భంగా పోలాడి రామారావు ఘనంగా నివాళులు అర్పించారు . షెడ్యూల్డ్ కులాల వారి హక్కుల కోసం పొట్టి శ్రీరాములు పోరాడారని తెలిపారు. సమాఖ్య కార్యాలయంలో ఆదివారం సర్దార్ వల్లభాయ్ పటేల్, పొట్టి శ్రీరాములు గార్ల వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు పోలాడి రామారావు తెలిపారు.

## త్త పౌర్ణమి సందర్భంగా యజ్ఞ హెూమం

బోధన్, డిసెంబర్ 15 ( జనంసాక్షి ) :
బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో ఆదివారం పోచమ్మ ఆలయం వద్ద ఐదో వార్షికోత్సవం సందర్భంగా దత్త పౌర్ణమి సందర్భంగా ఆలయంలో యజ్ఞ హెూమము మరియు పూజా కార్యక్రమం తో పాటు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు జిన్న లింగారెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ గ్రామ ప్రజల సహకారంతో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోశెట్టి, హనుమంత్ రెడ్డి, సాయిలు, మేడి రవి, నితిన్ రెడ్డి, రామకృష్ణ, రాము, బాలాజీ, సాయిలు, అబ్బయ్య, శీను, లక్ష్మణ్, ప్రవీణ్, గంగాధర్, లక్ష్మణ్, కృష్ణారెడ్డి, నాగరాజు, సాయిలు, శివ, పృథ్వి, వడ్డెన్న, గణేష్ గౌడ్, రాజు, గంగాధర్, గ్రామ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**నగర కాంగ్రెస్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ సేవలు ఇదే విధంగా సద్వినియోగం చేసుకోండి..**

**అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది..**



కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 15 (జనంసాక్షి) :
అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో లబ్ది దారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, మూడు నెలల క్రితం సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని దాంట్లో భాగంగానే సిఎంఆర్ఎఫ్ సంభందించిన ఫైళ్లు ప్రభుత్వానికి పంపించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు అందజేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ పేద మధ్య తరగతి ప్రజలకు అండగా నిలుస్తుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆరోగ్యశ్రీ పరిధిని పది లక్షలకు పెంచిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. లబ్ధిదారులకు తాము పంపించిన 40 రోజుల్లోనే చెక్కుల రావడం జరిగిందని ఆదివారం రోజు వారికి పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని చెక్కులను పంపిణీ చేస్తామని ఇది రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని తెలిపారు. చెక్కులు అందుకున్న వారు కొట్టె పోచయ్య, ఎన్.లక్ష్మి, ఉడుత కొమురయ్య, వి.ప్రకాష్ రావు, ఎం. రాజయ్య, జి.మధు సూధన్, జె.నర్సమ్మ, యాదగిరి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, వాడి వెంకట్ రెడ్డి, షబానా మహమ్మద్, ఊరడి లత, మహాలక్ష్మి, అస్తపురం తిరుమల, షేహెన్న, మాసుం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శత జయంతోత్సవాలను జయప్రదం చేయండి..

◆ రామగుండం మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ పోటీ ..

◆ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ..




గోదావరిఖని, జనం సాక్షి:
భారత కమ్యూనిస్టు పార్టీ రామగుండం నగర సమితి జనరల్ బాడీ సమావేశం ఈరోజు స్థానిక భాస్కరరావు భవన్లో సిపిఐ నగర కార్యదర్శి కే కనకరాజ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడా వెంకటరెడ్డి గారు హాజరై మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రజలు కమ్యూనిజాన్ని ఆదరిస్తున్నారని అనేక దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు అధికారంలోకి రావడమే తార్కానమని వారన్నారు.రేపు డిసెంబర్ 26న సిపిఐ పార్టీ 100 సంవత్సరాల్లోకి అడుగు పెడుతున్న సందర్భంగా వాడవాడనా గ్రామ గ్రామాన వంద వసంతాల ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం సహాయ కార్యదర్శి గోశిక మోహన్ మాజీ జిల్లా కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లా గౌడ్ కేంద్ర కార్యదర్శి కే స్వామి ఆర్.జీ.1 కార్యదర్శి ఆరెల్లి పోషం నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, మడికొండ ఒదెమ్మ ,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య , ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు కన్నం లక్ష్మీనారాయణ సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తో పాటు 200 మంది పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది ప్రజానాట్యమండలి కళాకారులు ఎజ్జ రాజయ్య, వై.లేనిన్ ,మొండి, డప్పు రాజు, ఆసాల రమ విప్లవ గేయాలు ఆలపించడం జరిగింది.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో "విసర" పేరిట ఘనంగా జరిగిన వార్షికోత్సవ వేడుకలు

**పారమిత విద్యాసంస్థల అధినేత డా.ఇ.ప్రసాదరావు..**





కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 15 (జనంసాక్షి) :
స్థానిక పద్మనగర్ లోని పాఠమిత హెరిటేజ్ పాఠశాలలో నిసర్గ అనే పేరుతో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి, ప్రముఖ విద్యావేత్త, పారమిత ఎక్స్ ఫ్లోరికా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిసర్గ అనే అంశం ఆధారంగా ప్రకృతితో పాటు సాగే జీవన ప్రయాణం) జరిగిన ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనలతో అలరించాడు. కళ్ళు చెదిరే వృత్యా లు, హృదయ స్పందనలను పెంచే పాటలు, ఆలోచనలను రేకెత్తించే నాటకాలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకృతిమాత గొప్ప తనాన్ని గురించి ప్రదర్శింపబడిన వృత్యం రైతుల యొక్క కృషి, మానవ జీవితంలో ప్రకృతి, భూమాత గొప్పతనం నూనవులు ప్రకృతి, ప్రకృతిలోని జీవులతో మమేకమై, ప్రకృతిని మిగతా జీవించడమే గురించి ప్రదర్శింప బడిన నృత్యాలు నిసర్గ అనుభవాన్ని మరింత శోభాయమానంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా కాలంతో పోటీ పడుతూ ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థుల కృషిని అభినందించి, వారు సర్వతోముఖ వికాసానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రకృతిని, ప్రకృతి వనరులను సద్వినియోగ పరుచుకుంటూ ప్రకృతితో మమేకమై జీవించాలని తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకల విద్యార్థులకు ఒక అద్భుతమైన అనుభవం మాత్రమే కాదు, వారిలోని సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించేలా చేసింది. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు రాకేశ్ ప్రసాద్, ప్రాచీ వి.యు.ఎం. ప్రసాద్, టి.యస్.వి. రమణ, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, సరిత, రాము, నాగరాజు, ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్ లు, ప్రముఖ విద్యావేత్తలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ జనరల్ బాడీ సమావేశం



రామగిరి, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా లయన్స్ క్లబ్ సెంటినరీ కాలని అధ్యక్షులు మోలుమూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం స్పెషల్ జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు, డిస్టిక్ సెక్రెటరీ శ్రీనివాస్ రావు, డిస్టిక్ చైర్ పర్సన్ రాజేందర్, రీజినల్ జోనల్ చైర్ పర్సన్ సంపత్ రావు విచ్చేశారు. క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ ఈ సంవత్సరంలో చేసిన కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది అనంతరం ముఖ్యఅతిథి డిస్ట్రిక్ట్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతి గ్రామంలో కంటి పరీక్షలు మరియు డయాబెటిస్ పరీక్షలు నిర్వహించి పేదలకు సహాయం చేయాలని తెలపడం జరిగింది. సెంటినరీ కాలనీ లయన్స్ క్లబ్ కి అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ ముందంజలో ఉండాలని కోరుతూ భవిష్యత్తులో చేయవలసిన కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. అనంతరం క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు ను శాలువాతో సన్మానం చేసి జ్ఞాపకను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీడీఎస్ చంద్ర ప్రకాష్, లయన్స్ క్లబ్ డైరెక్టర్ ,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, డైరెక్టర్స్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్, అసం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



### గ్రామ సేవా సమితి సమావేశం..

**గంభీరావుపేట డిసెంబర్ 15 (జనం సాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలో గ్రామ సేవా కమిటీ సమావేశం ఆదివారం రోజు నిర్వహించారు. పలు సమస్యలపై గంభీరావుపేట మండలంలో ఉన్నటు వంటి. సమస్యలు ఎన్ని సార్లు చెప్పినా అధికారులకు నిమ్మకు నీరు ఎక్కకుండా వ్యవహరిస్తున్నారని విడిసి కమిటీ దుయ్యబట్టారు. గంభీరావు పేటలో మార్కెట్ యార్డులో , రోడ్డు పైనే కూరగాయల మార్కెట్ పెట్టవద్దని, రవాణాకు ఇబ్బంది అవు తుందని, దాని దగ్గర్లో మూత్రశాలలు, బాగో లేదని, మరియు ఆదివారం రోజు ప్రత్యేకంగా, పాముకాటు కొరకు , వివిధ జిల్లాల నుండి వచ్చే, వారికి నీళ్ల సౌకర్యం, మూత్రశాల సౌకర్యం లేదని, దీని గురించి చాలాసార్లు కలెక్టర్ కు డిపిఓ కు ఎంపీడీ వోకు, ఈవో ఫిర్యాదులు చేసినామని, చెప్పారు. అయినా అధికారులు ఇప్పటి వరకు ఏ పని, సక్రమంగా చేయడం లేదం టూ, వి డి సి కమిటీ అధ్యక్షుడు సిరిపురం రవి చెప్పుకోచ్చారు. ఈ కార్యక్రమంలో నగేష్, జెల్ల బుదయ, ఊరు పురోహితుడు రాజ్ పంతులు, రామచంద్రం,సత్యనారాయణ, పాల్గొన్నారు.

## ఉత్తమ పద్మశాలి ఉద్యోగికి సన్మానం



మంథని, (జనంసాక్షి) :
తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘంపెద్దపెల్లి జిల్లా కార్యాలయము, మ్యారేజ్ బ్యూరో ఆఫీసును పెద్దపెల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్ నగర్ మెయిన్ రోడ్డులో టోల్ ప్లాజా, జీడీ నగర్ బస్ స్టాప్ రావి చెట్టు దగ్గర, లక్ష్మీనారాయణ నిలయం వద్ద ఆదివారం ప్రారంభించారు. ప్రతి ఆదివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పద్మశాలి వధూవరుల రిజిస్ట్రేషన్ నమోదు చేయబడునని, జిల్లాలోని పద్మశాలీలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బసంతనగర్ కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగి బూర్ల వెంకటేశుని ఉత్తమ ఉద్యోగిగా సత్కారం పొందినందుకు అభినందిస్తూ సంఘం ఆధ్వర్యంలో చేనేత శాలువాతో ఘనంగా సన్మానించి మార్కండేయ దైవం ఫోటోను, సన్మాన ప్రశంస పత్రాన్ని అందజేశారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, ఉపాధ్యక్షులు తాటిపాముల రమేష్, సహాయ కార్యదర్శులు వేముల సతీష్ కుమార్, కన్నం తిరుపతి ఆర్గనైజింగ్ సెక్రటరీ తాటిపాముల దత్తాద్రి, ప్రాథమిక సభ్యులు బూర్ల వెంకటేష్, ఆడెపు వెంకటేశ్వర్లు, తాటిపాముల కిషన్, తాటిపాముల తిరుపతి, లక్ష్మణ్, పృధ్వీరాజు, బూర్ల రవీందర్, చింతకింది కనకయ్య, కన్నం వెంకటేష్, తాటిపాముల తిరుమల, ఆడెపు రాజేశం, బూర్ల వేణుగోపాల్, తాటిపాముల పోషాలు, చింతకింది శ్రీనివాస్, నామని మల్లేష్, ఆడెపు రామకృష్ణ, బూర్ల సందీప్, రామగుండం సీనియర్ కార్పోరేటర్ కొలిపాక మల్లయ్య సుజాత, కుడికాల రవి, మారుతీ, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దీక్షాపరులకు మార్గదర్శి జనార్ధన గురుస్వామి..

### రామగుండం మాజీ శాసనసభ్యులు కోరు కంటి చందర్..



గోదావరిఖని, జనం సాక్షి: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని అయ్యప్ప స్వామి వారిదీక్షాపరులకు జనార్ధన్ గురుస్వామి మార్గదర్శకులు అని రామగుండం మాజీ శాసనసభ్యులు బి.ఆర్.ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరు కంటి చందర్ అన్నారు. జనార్ధన్ గురుస్వామి పదవ వర్ధంతి సందర్భంగా అదివారం గోదావరిఖని శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో జనార్ధన్ గురుస్వామి 2025 ఫోటో క్యాలెండర్ను రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూజనార్ధనాన్ గురుస్వామి తమ జీవితాన్ని అయ్యప్పస్వామి వారి సేవకే అంకితం చేశారని, వారిని అయ్యప్పస్వామి దీక్షపరులు ఆదర్శంగా తీసుకొవాలన్నారు. ఈ కార్యక్రమం లో అయ్యప్ప దేవాలయ కమిటీ చైర్మన్ గుమ్మడి కుమారస్వామి, ధర్మశాస్త్ర నిత్య అన్నదాన వేదిక వ్యవస్థాపకుడు కొటం బాబు గురుస్వామి దేవాలయం గురుస్వామి హనుమంతరావు, చల్లా రవీందర్ రెడ్డి సురేష్ రాకేశ్ ఆలయ అర్చకులు రామకృష్ణ పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు దూరమవుతున్న సంక్షేమ ఫలాలు

**అనర్హులకు లేబర్ కార్డులు మంజూరు**

**పక్కదారి పడుతున్న సంక్షేమ పథకాలు**

**పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి**



మంథని, (జనంసాక్షి) :
భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు మాత్రమే లేబర్ కార్డు వర్తిస్తుందని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. రామగిరి మండల భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో స్వామి మాట్లాడుతూ... లేబర్ కార్డు ఉన్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాల పెళ్ళికానుక 30 వేలు,మెటర్నటీ 30వేలు, ప్రమాద బీమా 6 లక్షలు, శాశ్వత అంగవైకల్యం 4 లక్షలు వస్తాయన్నారు. దీనిని ఆసరాగా చేసుకుని కొందరు బ్రోకర్ల లేబర్ ఆఫీసర్లతో కుమ్మక్కై డిపార్ట్మెంట్ ఏజెంట్లమని చెప్పుకుంటూ ప్రతి ఇం టింటికి తిరుగుతూ మీరు ఏ పని చేసిన సరే డబ్బులు ఇస్తే మీకు లేబర్ కార్డు ఇస్తామని వారి దగ్గర నుండి డబ్బులు వసూలు చేయడం దినచర్యగా పెట్టుకున్నారు అని అన్నారు. అర్హులకు అందవలసిన సంక్షేమ పథకాలు అనర్హులకు అందుతున్నాయి అన్నారు. జిల్లాలో లేబర్ కార్డు అంటే మూడు పువ్వులు ఆరు కాయలు అనే చందంగా వ్యవహారం నడుస్తుందన్నారు. లేబర్ కార్డు ఇప్పిస్తామని మీ ఇంటికి మీ గల్లీలో కానీ ఎవరైనా వస్తే అలాంటి వారిని తరిమి కొట్టాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఏజెంట్లమని చలామణి అవుతున్న వారిని అధికారులు పట్టుకొని వారిపై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కే షరీఫ్, సురేష్, శంకర్, రాములు, మల్లయ్య, విష్ణువర్ధన్, సమ్మయ్య, సారయ్య, సంతోష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ ను అడ్డుకునే మాలలను బహిష్కరిస్తాం : మాదిగల ఐక్యవేదిక



హుజురాబాద్, డిసెంబర్ 15 (జనం సాక్షి):
ఎస్సీ రిజర్వేషన్ ను అడ్డుకుంటున్న మాలలను బహిష్కరిస్తామని మాదిగల ఐక్యవేదిక నాయకులు హెచ్చరించారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం అధ్యక్షతన మాదిగల ఐక్య వేదిక రౌండ్ టేబుల్ సమావేశం స్థానిక మధువని గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, టి పి సి సి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీస్ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ లో మాట్లాడుతూ... మాదిగలు అన్ని రంగాల్లో అణిచివేతకు గురై దుర్భర జీవితాలను వెల్లదీస్తున్నారని అన్నారు. రిజర్వేషన్ల విషయంలో అత్యధిక శాతంలో ఉన్న మాదిగలు పూర్తిగా నష్టపోతున్నారని, రిజర్వేషన్ల ద్వారానే మాదిగలకు అభివృద్ధి సాధ్యమవుతుందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, కె ఆర్ నాగరాజులను, రేంజర్ల రాజేష్ ను దళిత సమాజం నుండి బహిష్కరించేందుకు ఐక్య వేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం చేశారు. అదేవిధంగా మాలలు ఎస్సీ రిజర్వేషన్ పై వైఖరి మార్చుకోకుంటే స్థానిక సంస్థల ఎన్నికలలో మాదిగలను ఓట్లు అడగకూడదని, మాలలకు ఓట్లు వేయకూడదని తీర్మానం చేశారు. అంతేకాకుండా మాదిగ కులస్తులు ఏ పార్టీలో ఉన్న పార్టీలకతీతంగా గెలిపించుకునేందుకు ప్రతి ఒక్క మాదిగ బిడ్డ కృషి చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మారెపల్లి శ్రీనివాస్, మాదిగ మహిళ విభాగం నాయకురాలు అకినపల్లి శిరీష, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, మొలుగురు ప్రభాకర్, కొండ్ర నరేష్, మొలుగూరి పూర్ణచందర్, తునికి సమ్మయ్య, మిడిదొడ్డి శ్రీనివాస్, పర్లపెల్లి రమేష్, ఎర్ర రవీందర్, ఎర్ర రమేష్, మోరే సతీష్, బోరగాల రాజయ్య, టేకుల శ్రావణ్, మిడిదొడ్డి రాజు, మోరే మధు, కొలుగూరి సూర్య కిరణ్, ఎర్ర రమేష్, ఎర్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు

## బండి సంజయ్ సంఘీభావం

గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అమలు అమలయ్యేదాకా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. అందుకోసం సంక్రాంతి తరువాత ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని తెలిపారు. సర్వశిక్షా అభియాన్ కార్యక్రమాల అమలు కోసం కేంద్రం 60 శాతం నిధులను ఎప్పటికప్పుడు మంజూరు చేస్తోందని, రాష్ట్రం వాటా విడుదల చేయడం లేదని పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా దారి మళ్లిస్తున్నారని విమర్శించారు.

# ఐఎంఏ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ పోటీలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (జనం సాక్షి)

ఆదివారం ఐఎంఏ కామారెడ్డి వార్షిక క్రీడా పోటీల్లో భాగంగా కామారెడ్డి బ్యాడ్మింటన్ అకాడమీలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డా.ద్వారకనాథ్ రెడ్డి, గౌరవ అతిథిగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సురేంద్రనాథ్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులు వైద్యుల ఉత్సాహాన్ని, శక్తిని మెచ్చుకున్నారు. ఐఎంఏ కామారెడ్డి వైద్యులు వృత్తి నిపుణులలా ఆడారని కొనియాడారు.

రాష్ట్ర అధ్యక్షుడు ఐఎంఏ చరిత్రలో మొట్టమొదటిసారిగా రాష్ట్ర క్రీడలు మరియు సాంస్కృతిక కమిటీని ఏర్పాటు చేశారని దాని కోసం అతను ఐఎంఏ కామారెడ్డికి చెందిన డాక్టర్ ఇ.అరవింద్ కుమార్‌ను సాంస్కృతిక మరియు క్రీడల రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు.విజేతలకు రాష్ట్ర అధ్యక్షులు ద్వారకానాథరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సురేంద్రనాథ్ ట్రోఫీలు అందజేశారు. అధ్యక్షురాలు రాధా మామ్, సెక్రటరీ అరవింద్, కోశాధికారి పవన్, సీనియర్ వైద్యులు ఇ.వి. గౌడ్, రమణ, మల్లికార్జున్, దినేష్, వెంకట్, ముఖ్య అతిథులను సత్కరించారు.

కాగా బ్యాడ్మింటన్ పోటీల్లో పురుషుల సింగిల్స్ లో మొదటి స్థానం డా.కమల్, రెండో స్థానంలో డాక్టర్ శ్రవణ్ నిలిచారు. అలాగే పురుషుల డబుల్స్ లో మొదటి స్థానంలో డాక్టర్.రమేష్ బాబు, డాక్టర్ కమల్, రెండో స్థానంలో డా.ప్రవీణ్, ఎన్ డాక్టర్..శ్రవణ్ నిలిచినట్లు తెలిపారు. అలాగే మహిళల సింగిల్స్ లో మొదటి స్థానంలో హేమా వెంకటేశ్వర్లు.రెండో స్థానంలో హేమ మాలతి నిలిచారు.మహిళల డబుల్స్ లో హేమ మాలతి, ఎన్ హేమ వెంకటేశ్వర్లు మొదటి స్థానం, స్వాస - ఎన్ నిషాత్ రెండో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఐఎంఏ కామారెడ్డి అధ్యక్షుడు డా.రాధా విజయలక్ష్మి,

సెక్రటరీ ఇ.అరవింద్ కుమార్,కోశాధికారి డా.పవన్, తదితరులు ఉన్నారు.





## ఓపెన్ స్కూల్ సొసైటీ స్టడీసెంటర్‌ను సందర్శించిన రాష్ట్ర కోఆర్డినేటర్

వేములవాడ(జనంసాక్షి):

వేములవాడలోని తిప్పాపురంలో జరుగుతున్న ఓపెన్ పదవ తరగతి,ఇంటర్ తరగతులను తెలంగాణ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఏ.విజయకృష్ణ, జిల్లా కోఆర్డినేటర్ నాగేశ్వరావు సందర్శించి విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ చైతన్య, నరేందర్, పద్మ తరగతులు నిర్వహించారు. ఈ తరగతిలో దాదాపుగా వందమంది విద్యార్థులు హాజరయ్యారు.

## పలు ఆలయాల్లో ప్రభుత్వ విప్ 'ఆది' ప్రత్యేకపూజలు



వేములవాడ(జనంసాక్షి):

ఆదివారం పలు దేవాలయాల్లో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేకపూజలు నిర్వహించారు. పట్టణంలోని దత్తాత్రేయ స్వామివారిని, కేదారేశ్వర స్వామివారిని సందర్శించారు.అనంతరం కేదారేశ్వర స్వామి వారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఆ స్వామివారి కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

జనం సాక్షి తాడ్వాయి

తాడ్వాయి మండల కేంద్రంలో గల శ్రీ శబరిమాత ఆశ్రమంలోని 54 వ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని వేద పండితులచే ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఇతర రాష్ట్రాల నుంచి అనేకమంది భక్తులు కాలినడకన వచ్చి వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని తిలకించారు అనంతరం పట్టు వస్త్రాలను సమర్పించారు. శ్రీ శబరిమాత ఆశ్రమంలో ఉత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం మొదటి రోజు శ్రీ కళ్యాణోత్సవ వేడుకలను నిర్వహించి అనంతరం జెండాను ఆవిష్కరించారు. సోమవారం పాదుకపూజ నిర్వహిస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి సంఘటన జరగకుండా తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు అన్ని సదుపాయాలను సమకూర్చి ప్రత్యేక పూజలను నిర్వహించారు. 54వ సంవత్సరం సందర్భంగా శబరిమాత ఆశ్రమానికి ఇతర రాష్ట్రాల నుండి మహారాష్ట్ర, పూణే, ముంబై, కలకత్తా, తమిళనాడు, తో పాటు అనేక రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చి వారి మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.





## సమగ్ర శిక్ష ఉద్యోగుల శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన

**- సిపిఐ జాతీయ సలహాదారులుచాడ వెంకటరెడ్డి**

పెద్దపల్లి,డిసెంబర్ 15(జనంసాక్షి) :

తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కాంట్రాక్టు ఉద్యోగులందరికీ రెగ్యులర్ చేస్తానని ముఖ్యమంత్రి ఏకశిలా పార్కు వద్ద ఏదయితే సమగ్ర శిక్ష ఉద్యోగులకు హామీ ఇవ్వడం జరిగిందో ఈ హామీని అమలు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని గత6రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుంది. అందులో భాగంగా ఆదివారం పెద్దపల్లి శిబిరాన్ని .సిపిఐ జాతీయసలహా దారులుచాడ వెంకట్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులను ఉద్దేశించి లో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.ఆయన వెంట సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పెద్దపల్లి రెసిడెన్షియల్ టీచర్ ప్రెసిడెంట్ ఎస్ వెంకటేశ్వర్లు, పెద్దపల్లి జిల్లా పిఆర్టియు అధ్యక్షులు ఎం తిరుపతి, పిఆర్టియు కమాన్పూర్ మండల్ జనరల్ సెక్రెటరీ పి సత్యనారాయణ, రామగుండం మండల అధ్యక్షులు ఎస్ ప్రతాపచారి, టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు రవికుమార్, తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ముఖ్య సలహాదారులు కుంబాల సుధాకర్,కేజీబివి రాష్ట్ర నాయకురాలు పుల్లూరి సంధ్యా రాణి,రాజకుమార్ మల్లన్న,ఉద్యోగులు సిఆర్పి మిస్ సిసిట మెసెంజర్ ఐఇఆర్పి పిటిఐ. కొల్లూరు శ్రీనివాసరావు,స్పెషల్ ఆఫీసర్ సిఆర్టి పిజి సిఆర్టి పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు,ఏఎన్ఎం పిఈటి అకౌంటెంట్ నాన్ టీచింగ్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## (ఎస్ ఆర్ ఎస్ పి)కాలువలు పూడిక తీయించి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాను

**- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

పెద్దపల్లి,డిసెంబర్ 15(జనంసాక్షి) :

పెద్దపల్లి పట్టణ శివారులోని బందారుకుంట ప్రాంతంలో ఉన్న ఎస్సారెస్పీ డి 83/22ఆర్ నుంచి కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇదిలాపూర్ వరకు ఉన్న 83 కాలువను స్థానిక నాయకులతో మరియు ఎస్సారెస్పీ అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డి 83 /22ఆర్ ఎస్సారెస్పీ కాలువలో అక్కడక్కడ పూడికతో నిండిపోయి ఉందని ఈ కాలువల పూడికను తొలగించడంతోపాటు, ఎస్సారెస్పీ కాలువ ఎక్కడెక్కడ కొంత డ్యామేజీ ఉన్న మరమ్మత్తులు చేయించడం జరుగుతుంది అన్నారు. రాబోయే వేసవిలో ఎస్సారెస్పీ ప్రాజెక్టు చివరి ఆయకట్టు ప్రాంతాలకు కాల్వ మరమ్మతులు చేయించి రైతుల పంటలకు సాగునీరు అందించడం జరుగుతుంది అన్నారు. గత వేసవిలో కాల్వ శ్రీరాంపూర్ మండలం జాఫర్ ఖాన్ పేట శివారులో ఎస్సారెస్పీ కాలువ పూటికతో నిండిపోగా స్వయంగా ఎక్స్కేటర్ సహాయంతో సుమారు మూడు కిలోమీటర్ల మేర గురంపల్లి శివారు ఎస్సారెస్పీ కాలువ పూడిక పూడిక తీయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఎస్ పి అధికారులు మరియు మాజీ ఎంపిపి సారయ్య గౌడ్, మాజీ వైస్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, సింగిల్ విండో చైర్మన్లు నర్సింహా రెడ్డి,రామిడి తిరుపతి రెడ్డి,ఎనగందుల ప్రదీప్, భూతగడ్డ సంపత్,అరె సంతోష్, గజానవేణి సదయ్య,తూముల శుభాష్, ఉప్పు రాజు, కలవేణి మహేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మార్పీఎస్ సదస్సును విజయవంతం చేయండి

### రాష్ట్ర నేత థామస్ మాదిగ

సుల్తానాబాద్,డిసెంబర్ 15(జనంసాక్షి) : ఈనెల 18న కరీంనగర్లో జరిగే ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత జాతీయ కార్యవర్గ సభ్యులు గుండా థామస్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈనెల 18న కరీంనగర్లో జరిగే అనుబంధ సంఘాల సదస్సుకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించడంతో, విజయోత్సవ సభ నిర్వహిస్తామని తెలిపారు. జనవరి 27 న జరిగే వెయ్యి గొంతుల లక్షమంది ప్రదర్శన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కనకం శంకర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత మాజీ నియోజకవర్గ అధ్యక్షులుక్యాధాశి చంద్రమౌళి, ఎనగందుల నాంపల్లి, మాణిక్, రాజయ్య, వివేక్, దేవదాస్, శంకర్, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ



సుల్తానాబాద్,డిసెంబర్ 15(జనంసాక్షి) :
నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ నీరుకుల రోడ్డులో గల శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రస్తుతం అమెరికాలో నివాసముంటున్న దేవులపల్లి దీప జనార్ధన్ దంపతులు ఆదివారం అయ్యప్ప దీక్షాపరులకు అన్న ప్రసాద వితరణ చేసినారు. ముందుగా గురుస్వామి మాటేటి శ్రీనివాస్ అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవులపల్లి దీప జనార్ధన్ దంపతుల స్నేహితుడు కొత్తూరి రమణా చారి గురుస్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దేవులపల్లి దీపా జనార్ధన్ దంపతుల తరపున వారి స్నేహితుడు కొత్తూరి రమణా చారి గురుస్వామిని అన్నదాన కమిటీ ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు మాటేటి శ్రీనివాస్, సుంక శ్రీధర్,లెక్కల గంగాధర్, టి.కే. తిరుపతి, తాండ్ర శ్రీధర్, అయ్యప్ప దీక్షాపరలు , మహిళలు పాల్గొన్నారు.

## కనుకుల మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి మృతి



సుల్తానాబాద్,డిసెంబర్ 15(జనంసాక్షి) : సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామం మాజీ సర్పంచ్ కసిరెడ్డి నారాయణ రెడ్డి గుండెపోటుతో మరణించారు. నారాయణరెడ్డి కనుకుల గ్రామ సర్పంచిగా 1976 సంవత్సరం నుండి 1986 సంవత్సరం వరకు పది సంవత్సరాలు రెండు పర్యాయాలుగా గ్రామానికి చాలా సేవలందించారు.
వారి ఆత్మకు శాంతి చేకూరాలని స్వర్గలోక ప్రాప్తి పొందాలని కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# పకడ్బందీగా జరుగుతున్న గ్రూప్-2 పరీక్షలు

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

పెద్దపల్లి,డిసెంబర్ 15(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం పెద్దపెల్లి జిల్లాలోని 18 పరీక్ష కేంద్రాల్లో జరిగిన గ్రూప్ 2 పరీక్షలో 9018 మంది అభ్యర్థులకు గాను ఉదయం సెషన్ కి 4410 మంది హాజరు కాగా, 4608 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం పరీక్షకు 4450 మంది అభ్యర్థులు హజరు కాగా, 4568 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఐపీఎస్ పాఠశాలలో పల్లె దంత సేవా కార్యక్రమం



సుల్తానాబాద్,డిసెంబర్ 15(జనంసాక్షి) : మనిషి సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా ఉండాలంటే తరచూ దంత వైద్య పరీక్షలు చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్,జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఉదయం సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో సుల్తానాబాద్ లయన్స్ క్లబ్, తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మణిదీప్ ఆధ్వర్యంలో పల్లె దంత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ పల్లె దంత సేవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, విద్యార్థులు దంత పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి జీవితంలో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండా లంటే దంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులకు చిరుతిళ్ళు అలవాట్లు అధికంగా ఉంటాయి కాబట్టి తల్లిదండ్రులు దంతాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాగే నోటి వ్యాధులు తలెత్తకుండా ఉండాలంటే తరచు దంత వైద్య పరీక్షలు చేసుకోవాలని కోరారు. ఇండియన్ పబ్లిక్ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన మణిదీప్ ఈ పాఠశాలను ఎంపిక చేసుకుని ఇక్కడ పల్లె దంత సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టి డి ఎస్ ఏ ఉపాధ్యక్షురాలు డాక్టర్ శ్రీజ గజవెల్లి, లయన్స్ క్లబ్ సభ్యులు జూలూరి అశోక్, పిట్టల వెంకటేశం, పూసాల సాంబమూర్తి, దీకొండ భూమేష్, నోముల వేణుగోపాల్, నాగమల్ల ప్రశాంత్ కుమార్, పల్ల అనిల్ కుమార్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## పెద్దాపూర్ లో జరిగిన వివాహ వేడుకలకు హాజరైన - కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

పెద్దపల్లి,డిసెంబర్ 15(జనంసాక్షి) :
జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన నేరెళ్ల రాధ -శ్రీనివాస్ గౌడ్ కూతురు నికిత సంజయ్- కుమార్ గౌడ్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. వారి తోపాటు బీజేపీ నాయకులు కంకణాల జ్యోతిబసు, అమర గాని ప్రదీప్ కుమార్ గౌడ్ ,కొప్పుల మహేష్ , తీగల అశోక్ గౌడ్, నరసయ్య, గూడూరు నరేష్, మండల అధ్యక్షుడు కోదాటి రమణారావు, బొడుగుల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# కోనరావుపేట వాసికి సాఫ్ట్ సెలక్షన్ ఉద్యోగం



కోనరావుపేట(జనంసాక్షి): కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామం నిరుపేద కుటుంబంకు చెందిన చెన్నాల రాకేష్ యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పోంది సాఫ్ట్ సెలక్షన్ జనరల్ డ్యూటీ విభాగంలో సెంట్రల్ ఇండస్ట్రీరియల్ సెక్యూరిటీ ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ యువత టైం వెస్ట్ చేయకుండా అన్ని విభాగంలో ఉద్యాగాలు సాదించాలాని సూచించారు. రాకేశ్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రంలో నాయకులు,కుమ్మరి దిలీప్ కుమార్, ఆకుల చిన్న చంద్రం, బొల్లాం శ్రీనివాస్, ఇడ్ల సత్తయ్య, తోట్ల బాబు, పుల్కానీ మల్లేశం, మంద రెడ్డి, తిక్కల రాజు, జింక సుధాకర్, జింక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సతా చాటే విధంగా ప్రణాళికలు

- బూత్ కమిటీల్లో మహిళలకు ప్రాధాన్యత
- బిజెపి జిల్లా ఎన్నికల పరిశీలకులు భూమన్న

పెద్దపల్లి,డిసెంబర్ 15(జనంసాక్షి) :
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటేలా కార్యకర్తలు ప్రణాళికలు సిద్ధం చేయాలని పెద్దపల్లి జిల్లా బిజెపి ఎన్నికల పరిశీలకులు అయ్యన్నగారి భూమన్న అన్నారు. పెద్దపల్లి అసెంబ్లి సాధారణ, క్రియాశీల సభ్యత్వ జాబితాలను ఆద్వీఅరం నాడు పరిశీలించిన ఆయన, అనంతరం జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, పోలింగ్ బూత్ వారిగా కమిటీలు వేయాలని స్పష్టం చేశారు. జిల్లాలోని 838పోలింగ్ బూత్ లలో అధ్యక్ష, కార్యదర్శులతో పాటు 31మంది సభ్యులతో కమిటీలు ఎన్నుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని, మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం కల్పించాలని పేర్కొన్నారు. ఇప్పటికే రామగుండం అసెంబ్లీలో పోలింగ్ బూత్ కమిటీ ఎన్నికలు ప్రారంభించామన్న ఆయన, త్వరలో పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లో సైతం పోలింగ్ బూత్ కమిటీలు వేయనున్నామని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా సభ్యత్వ ప్రభారి ఆరుముళ్ళ పోచం, జిల్లా ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారులు క్యాతం వెంకటరమణ, పోల్సాని సంపత్ రావు, నాయకులు తంగెడ రాజేశ్వరరావు, మేకల శ్రీనివాస్ యాదవ్, కావేటి రాజగోపాల్, వేల్పుల రాజన్న, శ్రీకాంత్, కారంగుల శ్రీనివాస్, ఒల్లె తిరుపతి యాదవ్, సిలివేరి సంపత్, కూకట్ల నాగరాజు, కందుల శ్రీనివాస్, నల్లవేణి శంకర్, చర్లపల్లి రాజు, అనిల్ రావు, కారంగుల నవీన్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



# జీవో నెంబర్ 29 రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (జనంసాక్షి):**
జీవో నెంబర్ 29 ని రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలని,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు, అన్యాయం జరగద్దని మాల మానాడు జిల్లా నాయకులు ఎడ్లరాజు. సుతారి సుధాకర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల తీసుకొచ్చిన జీవోలి నెంబర్ 29 ను రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలని అన్నారు. ఉద్యోగ నియామకాలో ఎస్సీ .ఎస్టీ. బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని, కామారెడ్డి జిల్లా నాయకులు ఎడ్ల రాజు సుతారి సుధాకర్ లు డిమాండ్ చేశారు. గతంలోలి 100 ఉద్యోగాలు ఉంటే 50 ఉద్యోగాలు ఫస్ట్ మెరిట్ లిస్ట్ ద్వారా తీయడం జరుగుతుందని అన్నారు. మిగతా 50 ఉద్యోగాలు ఎస్సీలకు 16 శాతం ఎస్టిలకు 11 శాతం బీసీలకు 25% పద్ధతుల్లో ఉద్యోగ నియమకాలు నియమించారని పేర్కొన్నారు.. ప్రస్తుతం జీవో నెంబర్ 29 ను తేవడం ద్వారా మొదటి 50 మందిలో పదిమంది ఎస్సీలకు ఉద్యోగాలు వచ్చాయని అనుకుంటే. ఆ పది ఉద్యోగాలు వదిలి మిగతా ఆరు ఉద్యోగాలు ఇవ్వడం ఇవ్వడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఉద్యోగ నియామలో అన్యాయం జరుగుతుంది. కావునా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 29 పునర్ సమీక్షించాలని రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగే విధంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పేరుమండ్ల రాజనర్సింహా. కంకణాల రమేష్.గోనుగొప్పుల లింగం. నాలుక స్వామి తదితరులు పాల్గొన్నారు.



## కుమారుడి వివాహానికి మంత్రి, విప్, ఎమ్మెల్సీ లను ఆహ్వానించిన మార్కెట్ చైర్మన్

రుద్రంగి డిసెంబర్ 15 (జనం సాక్షి):
రుద్రంగి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి చిన్న రాజవ్వ దంపతుల పెద్ద కుమారుడి వివాహము ఈనెల 26న కోరుట్ల జిఎస్ గార్డెన్ లో జరగగా అట్టి వివాహానికి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లకు వివాహ పత్రిక అందజేసి కుమారుని వివాహానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి మాట్లాడుతూ... తన పెద్ద కుమారుడైన ధీరజ్ కుమార్ ఇందుల వివాహము ఈనెల 26న కోరుట్లలోని జిఎస్ గార్డెన్ లో జరగనుండగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రివర్యులు పెద్దలు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లను ఆదివారం వారికి పెండ్లి పత్రిక అందజేసి వివాహ వేడుకకు ఆహ్వానించామని మీడియా సమావేశంలో తెలిపారు.





## క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో గావును ఝుమ్మన్..

ఆర్మూర్, డిసెంబర్ 15 ( జనం సాక్షి):
శ్రీ దత్త జయంతి వేడుకలను పురస్కరించుకుని అర్మూర్ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యములో పట్టణములోని గోల్ బంగ్లా సమీపములో గల గుండం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గావును ఝుమ్మన్ లో సమాజ్ పెద్దలు తగు ఏర్పాట్లు చేసి విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు క్షత్రియ సమాజ్ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

## సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (జనం సాక్షి)
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బలేరావు సోనియా శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సోనియా మాట్లాడుతూ చలికాలంలో చలి విపరీతంగా పెడుతున్నందున రోడ్లపై, బస్టాండ్, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలలో భిక్షాటన చేసుకొని జీవించేవారికి ఉండేందుకు నివాసాలు లేక రోడ్ల పక్కన, బస్టాండ్, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలలో నిద్రిస్తారని, గత రెండు మూడు రోజుల నుంచి చలి ఎక్కువగా ఉండడంతో వారు చలికి ఇబ్బంది పడడంతో వారికి 150 దుప్పట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో కొందరు వికలాంగులు, వృద్ధులు ఉన్నారని. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు ఫౌండేషన్ చైర్మన్ బలేరావు శంకర్, ముక్య సలహాదారు బలేరావు కరణ్, కోశాధికారి బలేరావు అర్జున్, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా దత్త జయంతి

పిట్లం,డిసెంబర్15,(జనం సాక్షి)
మండల పరిధిలోని సిద్ధుల గుట్ట ఆలయంలో ఆదివారం ఘనంగా దత్త జయంతి వేడుకలు నిర్వహించారు.ఉదయం స్వామి వారికి సుప్రభాతం,అభిషేకం పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జన్మదినం సందర్భంగా డోలహరణ కార్యక్రమం,భజన పాటలు నిర్వహించినట్లు తెలిపారు.మధ్యాహ్నం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించామని కోట సిద్దు దంపతులు తెలిపారు.ప్రతి సంవత్సరం దత్త జయంతి సందర్భంగా దత్త జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా చెక్కు అందజేత..

తంగళ్ళపల్లి డిసెంబర్ 15 (జనం సాక్షి).
తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన ఆకునూరి దేవయ్య గత సంవత్సరం శ్రీరామ్ లైఫ్ లో 43,610/- పాలసీ తీసుకున్నారు. గత 9నెలల క్రితం మరణించగా వారి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా 7,35,000 /- చెక్కును సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి KK మహేందర్ రెడ్డి చేతులమీదుగా చెక్కును మృతుని కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతీ కుటుంబానికి భీమా తప్పకుండా ఉండాలని ,భీమా తో ప్రతీ కుటుంబానికి ధీమాగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్, డైరెక్టర్లు, మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, ఆర్ ఎం సతీష్ చందా, బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్, డివో లక్ష్మారెడ్డి, బండి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## గంభీరావుపేట మండల కాంగ్రెస్ నూతన యువజన కార్యవర్గం ఎన్నిక..



గంభీరావుపేట డిసెంబర్ 15 (జనం సాక్షి):
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి హమీద్ అధ్వర్యంలో, నూతనంగా మండల యువజన అధ్యక్షులుగా గంగి స్వామి ,ఉపాధ్యక్షులుగా దేశెట్టి రాజశేఖర్ ,ఎన్నికయ్యారు. ఈ ఎన్నికైన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, ని తన సొంత గ్రామం నామాపూర్ లో ఆయన నివాసమున మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా ఎన్నికైన మండల యువజన కార్యవర్గం ఆశీస్సులు తిసుకొవడం జరిగింది .అనంతరం వారు మాట్లాడుతూ మా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని పార్టీ అడుగుజాడల్లో పార్టీ సిద్ధాంతాల మేరకు పని చేస్తామని అన్నారు ఇట్టి కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షులు గంగి స్వామి ఉపాధ్యక్షులు దెశెట్టి రాజశేఖర్, లింగన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు కాస శ్రీనివాస్, కే చంద్రం నరేష్ కే రవి, తాజుద్దీన్, కే బాబు నాగార్జున, ఇఫ్రాన్ ,స్వామి తోపాటు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

పిట్లం,డిసెంబర్15,(జనం సాక్షి)
మండల పరిధిలోని మార్ధాండ,ధర్మారం,కారేగం గ్రామాల్లోని మృతుల కుటుంబాలను ఆదివారం పరామర్శించారు.అనంతరం మాట్లాడుతూ కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చిన ఆదుకుంటాం అని,వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కవిత విజయ్, లక్ష్మారెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,విజయ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-IIపరీక్షా కేంద్రాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్..

- 66 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు .
- పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్163 బీఎన్ ఎస్ఎస్ (144 సెక్షన్)అమలు...
- పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు..
- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్..

గోదావరిఖని, జనం సాక్షి:

టీజిపిఎస్సీ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్ – %××% పరీక్షల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి గారు పెద్దపల్లి జోన్ పరిధిలోనీ గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాల జోన్ పరిధిలోని మంచిర్యాల పట్టణం లోని ఆర్ బీ ఎస్ సి స్కూల్, ఎస్ ఎస్ ఆర్ జూనియర్ కళాశాల, వేంపల్లి, తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్ తరలింపు గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. రామగుండం కమీషనరేట్ పరిధిలో 66 పరీక్ష కేంద్రాల వద్ద మరియు 15 రూట్స్ లలో 411 మంది సిబ్బంది మరియు అధికారులతో ప్రతి పరీక్షా కేంద్రం వద్ద, రూట్స్ లలో, పరీక్ష ముందు ప్రశ్న పత్రాలు తీసుకుపోవడం మరియు అనంతరం జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లకు తరలింపు కు అర్మడ్ సిబ్బంది తో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., గ్రూప్ II ఎగ్జామ్ పోలీస్ నోడల్ అధికారి అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ – 2 రవీందర్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, లక్షెట్టిపేట్ సీఐ నరేందర్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, హాజీపూర్ ఎస్ ఐ సురేష్ , తదితరులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## నేడు జూలపల్లిలో ఉచిత వైద్య శిబిరం

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా

కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలోని యాదవ కమ్యూనిటి ఆధ్వర్యంలో యాదవ సంఘం భవనంలో సోమవారం మెడికవర్ కరీంనగర్ ఆసుపత్రి వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం జరుగుతుందని యాదవ సంఘం నాయకులు తెలియజేశారు. ఈ వైద్య శిభిరంలో బీపీ, జీఆర్బీఎస్, ఈసీజీ తదితర పరిక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జనరల్ ఫిజీషియేన్ డా, ఆర్. నాగరాజు, ఆర్థోపిడిషియన్ డా, సీ. వేణుగోపాల ఆధ్వర్యంలో రోగులను పరీక్షించనున్నట్లు తెలియజేశారు. గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు సెయింట్ క్లేర్ విద్యార్థులు..

గోదావరిఖని, జనం సాక్షి:

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టీపీసీ పర్మినెంట్టౌన్షిప్లోని సెయింట్ క్లేర్ పాఠశాలలో విద్యార్థులు ఎంపిక య్యారు. శుక్రవారం ఎన్ టి పి సి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పలు విభాగాలలో సెయింట్ క్లేర్ పాఠశాలలో విద్యార్థులు ఎస్ కార్తికేయ, హిమాన్షు, పి సంజన అత్యున్నత ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఫాదర్ డోమినిక్ తెలిపారు.రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలవాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, రతన్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.





## పాత రాజంపేట దళితులను బెదిరిస్తున్న వారిని శిక్షించాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (జనంసాక్షి)

ఎక్సైజ్ శాఖ , పోలీస్శాఖలో పనిచేస్తున్నామని భయభ్రాంతులను గురిచేస్తున్న పాత రాజంపేట గ్రామానికి చెందిన దళితులను. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని పాత రాజంపేట గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 114/41 లో గల 5 ఎకరాల భూమి 15 మంది పొత్తుల గల భూమిని దౌర్జన్యంగా గణపురం ఎల్లయ్య, పోలీస్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్, గణపురం రాజశేఖర్, గణపురం రాజకుమార్, పోలీస్ కానిస్టేబుల్, గణపురం ప్రవీణ్ కుమార్, కబ్జా చేస్తూ అక్రమంగా మా భూమిని దున్నుతున్నారని ఇట్టి భూమిని 15 మంది కలిసి పంచుకుందాం అంటే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ మా జోలికి వస్తే మిమ్మల్ని చంపుతామని భయభ్రాంతులకు గురిచేస్తూ బెదిరిస్తున్నారని, మా భూమిలో జెసిబి ,టాక్టర్ పెట్టు చదును చేస్తే అడ్డుపడితే మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా అడ్డస్తే చంపివేస్తామని, బెదిరిస్తున్నారని వారితో మాకు ప్రాణహాని ఉందని ఇటి విషయం పైన కామారెడ్డి ఎమ్మార్వో, జిల్లా కలెక్టర్ కార్యాలయము ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని, అంతేకాకుండా జిల్లా ఎస్పీ కి దేవునిపల్లి పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని అయినా కూడా వారు పట్టించుకోవడంలేదని, వారు పోలీస్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నారని అందుకే అధికారులు పట్టించుకోవడంలేదని అదే గ్రామానికి చెందిన గణపురం రాజయ్య, బాలయ్య ,లింగం, రమేష్, అరుణ్, మహేందర్, రాజేందర్, మణెమ్మ, లత రాజవ్వ తెలిపారు.ఇప్పటికైనా జిల్లా ఎస్పీ సింధు శర్మ జిల్లా కలెక్టర్ స్పందించి మాకు స్పందించి 5ఎకరాల భూమిని 15 మంది కుటుంబ సభ్యులకు ఇవ్వాలని అధికారులను వేడుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

## కేజీబీవీ నాన్ టీచింగ్ వర్క్ సమస్యల పరిష్కారానికి నిరసన ధర్నా..

**రామగుండం, జనం సాక్షి:**

కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ కు కనీస వేతనం 26 వేలు, పిఎఫ్, ఈఎస్ఐ, పర్మనెంట్, ఇతర చట్టబద్ధ హక్కుల అమలు కై లికేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్(ఐ ఎఫ్ టీ యూ) రాష్ట్ర కమిటీ.లి పిలుపులో భాగంగా ఈరోజు 15-12-2024.అంతర్గాం మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్ గేట్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.లిఈ నిరసన కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్.లి మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఎట్టి చాకిరి చేస్తున్న కేజీబీవీ నాన్ టీచింగ్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.అనేకసార్లు ఆందోళన కార్యక్రమాలు చేసిన అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పరిస్థితి కొనసాగిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లిఐ ఎఫ్ టీ యు నాయకులు కల్లూరు మల్లేష్, బొంతు ఆనంద్, సిహెచ్ సునీత, జీ సుమలత, పి రాజమణి, ఆర్ దీప, ఎం జోష్ణ, కే కవిత, కే మమత, బి శైలజ, బి మాధవి.లి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న డీఏ బిల్లులు చెల్లించాలి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (జనం సాక్షి)

టిఎస్పిటిఏ రాష్ట్రస్థాయి కౌన్సిల్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న కామారెడ్డి జిల్లా అధ్యక్షులు దుబాసి నరేందర్.ఈ సమావేశంలో సభాధ్యక్షులు సయ్యద్ షౌకత్ అలీ, ప్రధాన కార్యదర్శి రోహిత్ రాథోడ్, అసోసియేట్ ప్రెసిడెంట్ సుధారాణి, మరియు వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక స్థాయి పాఠశాలలని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ,ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ బిల్లులను చెల్లించాలని. అలాగే మెడికల్ బిల్లులను కూడా చెల్లించాలని, ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని, ప్రాథమిక ఉపాధ్యాయులను హైస్కూల్లో డిప్యూటేషన్ రద్దు చేసి వారిని ప్రాథమిక పాఠశాలలోకి పంపేలా చర్యలు తీసుకోవాలని మాట్లాడడం జరిగింది.

## గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా అడిషనల్ ఎస్పీ కే నరసింహారెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (జనం సాక్షి)

జిల్లాలో 19 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో మొదలయిన గ్రూప్-2 పరీక్షలను ఆదివారం అడిషనల్ ఎస్పీ కే నరసింహారెడ్డి సందర్శించారు. 09.30 గంటలకు పరీక్షా కేంద్రాల గేట్లను మూసివేసిన అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు,163 బిఏన్ఎస్ఎస్ 144సెక్షన్ అమలు చేశారు.జిల్లాలో పరిధిలో ఉన్న 19 గ్రూప్ -2 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాటు చేసామని పరీక్ష కేంద్రాల వద్ద ,రూట్ లలో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి,ఎస్.ఐ స్థాయి అధికారులను నియమించమని అన్నారు.కామారెడ్డి పట్టణంలోని పలు పరీక్ష కేంద్రలను పరిశీలించి బందోబస్తులో ఉన్న అధికారులకు పలు సూచలు చేశారు.అడిషనల్ ఎస్పీ వెంట డిఎస్పీ నాగేశ్వరరావు, సి.ఐ చంద్రశేఖర్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది ఉన్నారు.



## నేత్ర దానంతో ఇద్దరికీ చూపు..!




మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని కేశవ నగర్ కు చెందిన ఓరగంటి రాజమ్మ అనే వృద్ధురాలు శనివారం మృతి చెందింది. ఛత్రపతి శివాజీ యువసేన మండల అధ్యక్షులు, మనవడు జంగపల్లి సతీష్ ప్రత్యేక చొరువ తో వారి అమ్మమ్మ రాజమ్మ నేత్రాలను లయన్స్ క్లబ్, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాలను దానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సదాశయ ఫౌండేషన్ మండల అధ్యక్షులు బొజ్జ నర్సింహాచారి, ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు జంగపెల్లి శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షులు జంగపల్లి అజయ్, జంగపల్లి చిన్న శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.